జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి మంగళవారం 5 మే 2026 సంపుటి : 16 సంచిక : 281 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వైద్య రంగానికి మరింత ప్రోత్సాహం అవసరం

**అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి**
**వైద్యుడు కనిపించే దేవుడు'.. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**
**వైద్యులు పరిశోధనలతో వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి**
**కాళోజి నారాయణ హెల్త్ యూనివర్సిటీ వీసి రమేష్ రెడ్డి**








**చేవెళ్ల, మే 4(ప్రజా జ్యోతి):**
ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి మరింత సహకారం అందించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి సూచించారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్, వైద్య కళాశాలలో నిర్వహించిన ట్రోయ్ జియాంజ్ బ్యాచ్--2020 గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా, ప్రముఖ పారిశ్రామికవేత్త అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ విసి రమేష్ రెడ్డి ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ వరద రెడ్డి చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి వెలిగించి, విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్ల జనాభాకు సరిపడా వైద్య సదుపాయాలు లేవని, వైద్య కళాశాలల సంఖ్య కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పరిమిత సంఖ్యలోనే పీజీ విద్యార్థులు బయటకు వస్తున్నారని, వైద్య రంగంలో పరిశోధన, నాణ్యత, మందుల తయారీలో ప్రోత్సాహం అవసరమని అన్నారు. డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కరోనా వంటి మహమ్మారులను భారతీయ వైద్యులు సమర్థంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. వైద్యుడు ప్రజలకు కనిపించే దేవుడని, వైద్య విద్యార్థులు ఎల్లప్పుడూ సేవాభావంతో పనిచేయాలని సూచించారు. చేవెళ్లలోని తన ఆసుపత్రి ద్వారా వేలాదిమందికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కాళోజి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు నిరంతరం పరిశోధనలపై దృష్టి పెట్టి వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రపంచ స్థాయి వైద్యులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ జోయా రాణి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, పాలనాధిపతి గౌరీ హిందూపూర్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగ కార్మికుల పిల్లల కోసం దేశంలోనే తొలిసారిగా వర్క్ సైట్ స్కూల్

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**
**చిన్నారుల భవిష్యత్తుకు భరోసానివ్వడం మనందరి బాధ్యత: సీఎంసీ కమిషనర్ సృజన**




**శేరిలింగంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి):**
నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక 'వర్క్ సైట్ స్కూల్'ను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన కలిసి ప్రారంభించారు. తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ,రాజపుష్ప ప్రాపర్టీస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికుల పిల్లలకు రక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించడమే ఈ పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. ఈ విద్యా కేంద్రం ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తు లభించనుంది. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వలస కార్మికుల శ్రమ ఎంతో ఉందని, వారికి రక్షణ కల్పించి భరోసానివ్వాల్సిన బాధ్యత మనపై ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్,అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ శాఖలైన జిహెచ్ఎంసి,రెవెన్యూ, లేబర్ డిపార్ట్మెంట్‌లతో పాటు ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు,డెవలపర్లు సమిష్టిగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. చిన్నారులు ఈ దేశానికి ఆస్తి అని,వారిలో మంచి విలువలు నింపి,గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశగా ముందుకొచ్చిన రాజపుష్ప ప్రాపర్టీస్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ క్యాంపుల్లో సరైన రక్షణ, మార్గదర్శనం లేని చిన్నారులు పెడదోవ పట్టే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసలైన వారి వల్ల ఈ పిల్లలపై అఘాయిత్యాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీ తరహా కేంద్రాల ద్వారా పిల్లలకు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన నేర్పించి, వారిని నేరాల బారిన పడకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం సైబరాబాద్ లో 100 కు పైగా లేబర్ క్యాంపుల్లో ఉన్న వేలాదిమంది చిన్నారులకు చదువు చెప్పించే బాధ్యతను ప్రతి ఒక్కరూ పంచుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలకు వారి మాతృభాషలోనే విద్యాబోధన చేయడం ద్వారా వారు త్వరగా నేర్చుకుంటారని సూచించారు. తక్కువ సమయం లో ఇంత చక్కటి ఆలోచన కు కార్యరూపం కల్పించిన నార్సింగి స్టేషన్ హౌస్ అధికారి హరికృష్ణా రెడ్డి కి సీపీ అభినందనలు తెలిపారు. సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ... హైదరాబాద్ నగరాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపే క్రమంలో కేవలం - మిగతా 7లో

## బిజెపి శ్రేణుల ఆనంద కేళి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**
ఎల్.బి నగర్ చౌరస్తాలో బీజేపీ సంబరాలు ఘనంగా నిర్వహించినారు నరేంద్ర మోదీ నాయకత్వంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ ఆధిక్యం సాధించిన నేపథ్యంలో, సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ మాట్లాడుతూ, బెంగాల్ చరిత్రను ప్రస్తావిస్తూ ప్రస్తుత పాలనపై విమర్శలు చేశారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే మోదీ బహిరంగ సభకు ప్రజలను ఆహ్వానించారు. అనంతరం బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు ఘనంగా నిర్వహించినారు

## విశ్వనాధన్ పెరుమాళ్ విజయం పట్ల హర్షం

**ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):**
ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విశ్వనాధన్ పెరుమాళ్ విజయం సాధించిన సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఏఐసీసీ తెలంగాణ సెక్రటరీగా ఉన్న విశ్వనాధన్ పెరుమాళ్ తరపున మధురై జిల్లా మేలూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతికూల పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం విశ్వనాధన్ పెరుమాళ్ నాయకత్వానికి ప్రజల మద్దతు ఉన్నదానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే విశ్వనాధన్ పెరుమాళ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకంతో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రచారానికి పంపడం, అక్కడ పార్టీ విజయం సాధించడం తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**ధారూర్, మే 4(ప్రజా జ్యోతి):**
రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర శాసనసభపతి, వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధి హరిదాసు పల్లి పి.ఎ.సి.ఎస్ సెంటర్ ఆధ్వర్యంలో గట్టేపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని మండల నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, టి.పి.సి.సి స్టేట్ ఓబిసి కోఆర్డినేటర్ కాపు మధుకర్, డిసిసి సెక్రెటరీ బాబా ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్, సర్పంచ్ లక్ష్మీ వెంకటయ్య, మాజీ జడ్పిటిసి రాములు, బుచ్చయ్య గౌడ్, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్‌లో మే 6న జాబ్ మేళా
## అన్నపూర్ణ ఫైనాన్స్‌లో 100 ఉద్యోగాలు

- ఎంప్లాయిమెంట్ అధికారి అబ్దుస్ సుభాన్



**వికారాబాద్ ప్రతినిధి, మే 04(ప్రజా జ్యోతి):** జిల్లా ఉపాధి కల్పనా కేంద్రం ఆధ్వర్యంలో మే 6వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు ఐటీఐ క్యాంపస్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ తెలిపారు. అన్నపూర్ణ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సుమారు 100 ఫీల్డ్ క్రెడిట్ ఆఫీసర్, డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు, కనీసం పదవ తరగతి లేదా అంతకంటే పై విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల్లో నేరుగా ఉద్యోగావకాశం కల్పించబడుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మియా సాబ్ (9676047444)ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో
## అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలి

- అదనపు కలెక్టర్ వెంకటాచారి






**వికారాబాద్ ప్రతినిధి, మే 4(ప్రజా జ్యోతి):** ప్రజల నుండి వచ్చిన సమస్యలను సమయానికి పరిష్కరించినప్పుడే ప్రజావాణి కార్యక్రమానికి సార్థకత ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకటాచారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయనతో పాటు ఇంచార్జి డీఆర్ఓ రాజేశ్వర్, జడ్పీ సీఈవో సుధీర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో తాండూర్, వికారాబాద్ కేంద్రాల్లో డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని, ఫిర్యాదులపై ప్రతివారం సమీక్ష చేపట్టాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లకు సంబంధించిన సమస్యలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. భూమి సర్వే దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 11న మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

-వెల్లడించిన మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

**తాండూరు మే 4 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల నియామకం ప్రక్రియ ఎన్నికలు ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు తాండూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో మున్సిపల్ శాఖ నియమ నిబంధనల ప్రకారం నాలుగు నామినేటెడ్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను చేపట్టడంతో 19 నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. ఇందులో మైనార్టీ వర్గానికి చెందిన నామినేషన్లు 6 దరఖాస్తులు చేయగా జనరలు పురుషులు 4 నామినేషన్లు.2 మహిళా ల నుంచి 2 నామినేషన్లు వచ్చినట్లు చెప్పారు. అదేవిదంగా అనుభవజ్ఞుల వర్గానికి చెందిన మరో 13 నామినేషన్లలో పురుషులు జనరల్ విభాగానికి సంబంధించి 8 నామినేషన్లు, మహిళా విభాగానికి సంబంధించి 5 నామినేషన్లు దాఖలయ్యాయని చెప్పారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఈనెల 11న సభ్యుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ జరగనుందని వెల్లడించారు.

## రైతులకు ఆయిల్ పామ్
## సాగుపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు

- ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఏం ఏ సత్తార్



**వికారాబాద్ ప్రతినిధి, మే 04(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ఉద్యాన ,పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో, ఈకో ఫామ్ ఆయిల్ అండ్ ఫాట్స్ ప్రైవేట్ సంస్థ సహకారంతో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన తో పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎంఏ సత్తార్ తెలిపారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల సందర్భంగా, నేడు (05-05-2026) ఉదయం 9 గంటల నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ స్థాయిలో అవగాహన సదస్సులు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాలు తాండూర్ (పెద్దెముల్ రైతు వేదిక), పరిగి (కుల్కచర్ల రైతు వేదిక), వికారాబాద్ ( ఐ డి ఓ సి కలెక్టరేట్ మీటింగ్ హాల్), కొడంగల్ (హుస్నాబాద్ రైతు వేదిక) కేంద్రాలలో నిర్వహించబడతాయి. ఈ సదస్సుల్లో ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత, సాగు విధానాలు, లాభాలు, విస్తరణ అవకాశాలు , ఉద్యాన శాఖ అమలు చేస్తున్న పథకాలపై రైతులకు వివరాలు అందించబడతాయి. జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి రైతులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

## హజ్ యాత్రకు వెళ్లనున్న
## ఇర్ఫాన్ కు ఘన సన్మానం



**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ భాయ్ హజ్ యాత్రకు వెళ్లనున్న సందర్భంగా స్థానిక నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్ ముదిరాజ్ ఇర్ఫాన్ ఇంటికి వెళ్లి శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.హజ్ యాత్రకు వెళ్లడం ప్రతి ముస్లిం భక్తుడికి ఒక పవిత్రమైన అవకాశం అని పేర్కొంటూ, ఆయన యాత్ర సాఫల్యంగా పూర్తయ్యి సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హాజీ మామ కూడా పాల్గొని ఇర్ఫాన్ కు అభినందనలు తెలియజేశారు.

# రైతు అభివృద్ధే లక్ష్యం

## - కేసారం రైతు వేదికలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### - ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి





**మోమిన్ పేట్: మే 4 (ప్రజా జ్యోతి ):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల సందర్భంగా సోమవారం కేసారం రైతు వేదికలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్పులు మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి హాజరై రైతులకు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దీర్ఘకాలిక పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని, దిగుబడులు కూడా మెరుగుపడతాయని తెలిపారు. రసాయన ఎరువులు మరియు పురుగుమందులు అధికంగా వినియోగించడం వల్ల అవి విషపూరితంగా మారి పంటలతో పాటు మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. అందువల్ల రైతులు సేంద్రియ ఎరువులను వినియోగిస్తూ ఆరోగ్యకరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

అలాగే రైతులకు మరింత అవగాహన కల్పించేందుకు త్వరలో ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్, గ్రామపంచాయతీ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య, ఏఈఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మసీయోద్దీన్, గ్రామ పెద్దలు చంద్రయ్య, ఆనందం, లాయక్ అలీ మహిపాల్ తదితరులతో పాటు వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమం రైతుల్లో సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి పట్ల అవగాహన పెంచుతూ చైతన్యం కలిగించిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఇబ్రహీంపట్నంలో వ్యవసాయ వారోత్సవాలు

- భూసార పరీక్షలు తప్పనిసరి.!
- మండల వ్యవసాయ అధికారి విద్యాధరి
- రైతులు అధికారుల సూచనలను పాటించాలి




**ఇబ్రహీంపట్నం 04 మే ప్రజాజ్యోతి:** వ్యవసాయ వారోత్సవాల తొలి రోజు సోమవారం వ్యవసాయ శాఖ ఇబ్రహీంపట్నం వారి ఆధ్వర్యంలో 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం ముకునూరు రైతు వేదికలో నిర్వహించడం జరిగింది.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ వారోత్సవాల తొలి రోజు సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముకునూరు ఉప్పరిగూడ గ్రామాలలో వ్యవసాయ శాఖ మండలాధికారి విద్యాదరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, భూసార పరీక్ష, సాయిల్ హెల్త్ కార్డ్ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. సమతుల ఎరువుల యాజమాన్యం, మార్కెటింగ్ కు చక్కని అవకాశం ఉన్న వారి రకాలు ద్రీూ 5204, తెలంగాణ ంశీఖ్తు, ఖ 1638, ఎమీ సోనా సన్న వడ్లు, దొడ్డు రకాలు ×= 64, ఖచీవీ 118, మీఖ 1010 ఎక్కువగా సాగు చేయాలని, లాభదాయకంగా కూడా ఉంటుందని అధికారులు రైతులకు సూచించారు. వెటర్నరీ డాక్టర్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ... గాలికుంటూ టీకా, అధిక దిగుబడి ఇచ్చే గడ్డి విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. డిహెచ్ఎస్ఓ సురేష్.. పంటల మార్పిడి ప్రాముఖ్యతను వివరించారు. ఎడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ అధికారి సరోజిని, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, వివిధ హార్టికల్చర్ పథకాల గురించి వివరించారు. తదుపరి మట్టి నమూనాలు ఇచ్చిన కొందరు రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేయడమైనది. రైతులు తమ పొలంలోని మట్టిని తప్పక పరీక్ష చేయించుకోవాలని సాయిల్ డే సందర్భంగా రైతులను కోరడమైనది. అదేవిధంగా జూన్ 2 లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ సన్నెల శిల్ప, ఉపసర్పంచ్ పావని, పిఎసిఎస్ రీఛార్జ్ సరస్వతి, ఉప్పరిగూడ పోల్కంపల్లి సెక్రటరీలు గణేష్, లక్ష్మయ్య, మండల వ్యవసాయ అధికారి విద్యాధరి, క్లస్టర్ గ్రామాల సెక్రటరీలు వీణ, లింగయ్య, శివకుమార్, శ్రావణ్ కుమార్, సృజన, క్లస్టర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నవ కంటోన్మెంట్ నిర్మాణానికి
## క్షేత్రస్థాయి పర్యటన -- వార్డు 3లో ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):** నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం వార్డు 3లో విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.బాలంరాయి, దండు మారెమ్మ దేవాలయ ప్రాంతం, అంబేద్కర్ సొసైటీ తదితర బస్తీలలో ఆయన సంబంధిత అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, తాగునీటి కొరత, అంతర్గత రహదారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే స్పందిస్తూ, సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చి, అవసరమైన చోట నిధులు కేటాయించి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని, నవ కంటోన్మెంట్ నిర్మాణ లక్ష్యంతో ప్రతి బస్తీని ప్రత్యక్షంగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే
## లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని సోమవారం పలువురు ప్రజలు ఆయన కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే శ్రీగణేష్ వారు తెలిపిన ప్రతి సమస్యను సావధానంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల ఇబ్బందులను దగ్గరగా తెలుసుకోవడం, వాటికి త్వరగా పరిష్కారం చూపడం నా బాధ్యత. అందుకే ప్రతిరోజూ ప్రజలను నేరుగా కలుసుకుంటున్నాను అని అన్నారు..

## సైబరాబాద్ మున్సిపల్
## కార్పొరేషన్‌లో సోమవారం ప్రజావాణి:

- 72 ఫిర్యాదుల నమోదు



**శేరిలింగంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి పౌరుల నుండి విశేష స్పందన లభించింది. పౌరులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, మొత్తం 72 ఫిర్యాదులు నమోదయ్యాయి. విభాగాల వారీగా ఫిర్యాదులు.. టౌన్ ప్లానింగ్ -- 41,ఇంజినీరింగ్ -- 14,అర్బన్ బయోడైవర్సిటీ -- 5,స్పోర్ట్స్ -- 3,శానిటేషన్ -- 2 రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్) -- 2,ఎలక్ట్రికల్ -- 1 అడ్వర్టైజ్‌మెంట్ -- 1,హౌసింగ్ -- 1 విజిలెన్స్ ఒ ఎన్‌ఫోర్స్‌మెంట్ -- 1,ఎస్టేట్స్ -- 1 కమిషనర్,సంబంధిత విభాగాధిపతులతో కలిసి ప్రతి ఫిర్యాదును సమీక్షించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు అధికంగా ఉండటంతో,వాటిపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలనీ ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఫిర్యాదును ప్రత్యేక ట్రాకింగ్ ఐడి ద్వారా పర్యవేక్షిస్తామని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకత కోసం ఈ సమస్యల పరిష్కార ప్రక్రియను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని ఆమె స్పష్టం చేశారు.

## ఆడబిడ్డ పెండ్లికి
## అండగా ఉప్పల్ పీజేఆర్



**ఉప్పల్ మే 4 ( ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ మహిళా కార్యకర్త కూతురి వివాహానికి అండగా నిలిచిన ఉప్పల్ బీఆర్ఎస్ నాయకుడు పూదూరి జితేందర్‌రెడ్డి(ఉప్పల్ పీజేఆర్). ఆడబిడ్డ పెండ్లి చేస్తున్న మహిళా కార్యకర్తను తోబుట్టువుగా భావించి రూ.15,000 ఆర్థిక సహాయం మహిళా కార్యకర్త ఆర్థిక భారాన్ని కొంతైనా తగ్గించేందుకు చేయూత.

# శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే రంగారెడ్డి

- యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం 04 మే ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం కేంద్రంలో శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి వారి కల్యాణ వేడుకల్లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన, శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా యాదవ సోదరుల ఆహ్వానం మేరకు కల్యాణ మహోత్సవంకి ముఖ్యఅతిగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసి, మంగళవాయిద్యాలు, వేదమంత్రాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... యాదవ సోదరుల ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి కల్యాణ మహోత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాండురంగ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ మామ, మంకాల దాసు, ముత్యాల రాజశేఖర్ రావు, మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్ ఆకుల యాదగిరి, రాందాస్ నాయక్, యాదవ సంఘం అధ్యక్షులు ముంత శంకర్ యాదవ్, సంఘం నాయకులు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు భారీగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# చిల్కానగర్ డివిజన్ కి నిధుల వరద

- చిల్కానగర్ / బీరప్ప గడ్డ డివిజన్ లలో 1 కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ మే 4( ప్రజా జ్యోతి ) :** చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్లలో 1 కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీలో బస్తీల్లో సీసీ రోడ్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి 129 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పూర్తయిన గల్లీలలో సిసి రోడ్డు పనులు దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలుపుతూ ఉప్పల్ నియోజకవర్గం సాంక్షన్ చేయించిన ఎమ్మెల్యేకు హ్యాట్సాఫ్ అని ఇప్పటివరకు ఎంతోమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అయ్యారు కానీ ఎవరు కూడా వంద పడకల హాస్పిటల్ ని తెలియక పోయారని ఆ ఘనత కేవలం బండారి లక్ష్మారెడ్డి కి దక్కిందని అన్నారు, అదేవిధంగా మల్లికార్జున్ నగర్ శివరే ఔట్లెట్ పనులను కూడా వీలైనంత తొందరలో సాంక్షన్ చేయించి పూర్తి చేస్తామని తెలిపారు. హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువుకి 30 కోట్ల రూపాయల నిధులు శాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ డివిజన్లోని వైకుంఠధామాల గురించి కొత్త ప్రతిపాదనలు పెట్టామని వాటిని ఎమ్మెల్యే ద్వారా సాంక్షన్ చేయించి త్వరలో పనులు మొదలుపెడతామని తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బస్తీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎండలో కాకుండా ఉదయం వేలలో తూకం వేయాలి...

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దు.!
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రాయపోల్ రైతు కుటుంబానికి ఆర్థికసాయం....

**ఇబ్రహీంపట్నం 04 మే ప్రజాజ్యోతి:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని, రైతులు ధాన్యం కుప్పల వద్ద వేచి ఉండకుండా, ఉదయం వేళల్లోనే తూకం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద వడ్డదెబ్బకు గురై, రైతు గౌరయ్య హఠామరణం చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే రంగారెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. అతని మృతి పట్ల ఆరా తీశారు. కుటుంబసభ్యులను ఓదార్చిన మల్ రెడ్డి.... దండుమైలారం సహకార కేంద్రం నుంచి రూ.50వేల తక్షణ ఆర్థికసాయాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందించి, గౌరయ్య కుటుంబానికి అండగా నిలుస్తామని మల్ రెడ్డి భరోసానిచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.... టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైన మేర సంచులు, తూకం, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచి, వీలైనంత త్వరగా పంపించాలని చెప్పారు. రైతుల పట్ల నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు మంకాల దాసు, కరుణాకర్, జంగారెడ్డి, దండుమైలారం పిఎసిఎస్ సంఘం సెక్రటరీ ధనరాజ్, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రులు, జడ్జీల పేర్లతో ఐపీఎల్ టికెట్ల దందా!

- ప్రముఖుల సంతకాలు ఫోర్జరీ..
- ఉప్పల్‌లో కేటుగాళ్ల ముఠా అరెస్ట్

**ఉప్పల్ మే 04 ( ప్రజా జ్యోతి ):** ఐపీఎల్ క్రేజ్‌ను ఆసరాగా చేసుకుని అక్రమంగా డబ్బు సంపాదించాలని చూసిన ఒక ముఠా గుట్టును ఉప్పల్ పోలీసులు రట్టు చేశారు. ఏకంగా దేశంలోని అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తుల పేర్లను వాడుకొని, అధికారులనే బురిడీ కొట్టించిన తీరు పోలీసులను విస్తు గొలుపుతోంది.వివరాల్లోకి వెళ్తే మే 3న ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు, పార్కింగ్ వద్ద టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఉప్పల్ ఎస్.ఐ. ఏ. మాధవరెడ్డి బృందం తనిఖీలు చేపట్టగా, అనుమానాస్పదంగా ఉన్న ఒక మహీంద్రా థార్ వాహనాన్ని (ఆప్రా-40దీదీ-6768) గుర్తించారు. అందులోని వ్యక్తులను విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠా కేవలం బ్లాక్‌లో టికెట్లు అమ్మడమే కాకుండా గూగుల్ నుండి జడ్జీలు, మంత్రులు, గవర్నర్ల అధికారిక లెటర్ హెడ్‌లను డౌన్‌లోడ్ చేసేవారు. వాటిపై ప్రముఖుల సంతకాలను ఫోర్జరీ చేసి.. హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్లకు సమర్పించేవారు. వీవీఐపీల కోటాలో ఖరీదైన 'కాంప్లిమెంటరీ' టికెట్లను పొంది, ఆ తర్వాత వాటిని క్రికెట్ అభిమానులకు ఒక్కొక్కటి వేల రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముగ్గురి అరెస్ట్ - ముగ్గురు పరారీ. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పల్కూరు గ్రామానికి చెందిన గట్టమనేని అశోక్, కంకనాల దినేష్, సింగమనేని వేణుమాధవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి కాగా, మిగిలిన ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు. కాగా, ఈ ముఠాలో సభ్యులైన చెన్నైకి చెందిన ఆశిష్, సెంథిల్, తాన్సిల్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.వీరి వద్ద నుంచి రూ. 1,10,000 విలువైన ఐపీఎల్ టికెట్లు (5 టికెట్లు), మహీంద్రా థార్ వాహనం, 5 మొబైల్ ఫోన్లు, 5 ఫోర్జరీ చేసిన లెటర్ హెడ్‌లను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో, ఉప్పల్ జోన్ డిసిపి సురేష్ కుమార్ , ఎస్.ఓ.టి బృందం చాకచక్యంగా వ్యవహరించి ఈ ముఠాను పట్టుకున్నారు. నిందితులను సోమవారం కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు.

## నిరుపేద ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ పంపిణీ

**తలకొండపల్లి మే04 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మమ్మ తమ ఇంటి ఫినిషింగ్ చేసుకునే ఆర్థిక పరిస్థితి లేక అనేక ఇబ్బందులు పడ్డారు.ఈ విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్‌కు ఇటీవల వివరించారు.వెంటనే ఆయన స్పందించి తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా లక్ష్మమ్మ ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్ బ్యాగులను సోమవారం బిఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఉప సర్పంచ్ కోటేశ్వర్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




## వికారాబాద్‌లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి





**వికారాబాద్ ప్రతినిధి, మే 4(ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకటాచారి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం రక్షణ చర్యలపై కీలక సూచనలు అందాయి. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 129 కొనుగోలు కేంద్రాలను పూర్తి సదుపాయాలతో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. గోనె సంచులు సమయానికి సరఫరా చేయడంతో పాటు, ప్రతి కేంద్రంలో తూనిక యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, ధాన్యం ఆరబెట్టే యంత్రాలు, తాడిపత్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 11న మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

-వెల్లడించిన మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

**తాండూరు మే 4 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల నియామకం ప్రక్రియ ఎన్నికలు ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు తాండూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో మున్సిపల్ శాఖ నియమ నిబంధనల ప్రకారం నాలుగు నామినేటెడ్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను చేపట్టడంతో 19 నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. ఇందులో మైనార్టీ వర్గానికి చెందిన నామినేషన్లు 6 దరఖాస్తులు చేయగా జనరలు పురుషులు 4 నామినేషన్లు.2 మహిళా ల నుంచి 2 నామినేషన్లు వచ్చినట్లు చెప్పారు. అదేవిదంగా అనుభవజ్ఞుల వర్గానికి చెందిన మరో 13 నామినేషన్లలో పురుషులు జనరల్ విభాగానికి సంబంధించి 8 నామినేషన్లు, మహిళా విభాగానికి సంబంధించి 5 నామినేషన్లు దాఖలయ్యాయని చెప్పారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఈనెల 11న సభ్యుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ జరగనుందని వెల్లడించారు.



## వికారాబాద్‌లో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపు

**వికారాబాద్ ప్రతినిధి, మే 04(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు సోమవారం వికారాబాద్‌లోని తన నివాసంలో బంట్వారం మండలానికి చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో ప్రారంభమయ్యే సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా చేపట్టి పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకురావాలని సూచించారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకునేలా సహాయం అందించాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు లేని వారు వెంటనే నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా, ఓటర్ల జాబితాలో అక్రమంగా దొంగ ఓట్లు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పారదర్శకతను కాపాడేలా నాయకులు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బంట్వారం మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## - ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్, మే 4(ప్రజా జ్యోతి): రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర శాసనసభపతి, వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధి హరిదాసు పల్లి పి.ఎ.సి.ఎస్ సెంటర్ ఆధ్వర్యంలో గట్టేపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని మండల నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, టి.పి.సి.సి స్టేట్ ఓబిసి కోఆర్డినేటర్ కాపు మధుకర్, డిసిసి సెక్రెటరీ బాబా ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్, సర్పంచ్ లక్ష్మీ వెంకటయ్య, మాజీ జడ్పిటిసి రాములు, బుచ్చయ్య గౌడ్, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభం -- ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):** వేసవి వేడిమిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో కార్ఖానా ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు ముందుకు వచ్చి ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.వారి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు.



## మోడల్ స్కూల్ జాఫర్‌పల్లిలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**పరిగి, మే 04 (ప్రజాజ్యోతి):** పరిగి మండల పరిధిలోని జాఫర్‌పల్లి మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీకి ఆసక్తి గల మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 7వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు పరిగి మండలానికి చెందిన స్థానిక మహిళలై ఉండాలని, వయస్సు 25 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ మే 7, 2026గా నిర్ణయించినట్లు వెల్లడించారు. దరఖాస్తు ఫారాలు పరిగి మండల విద్యావనరుల కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, అర్హత గల మహిళలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## తాడుబందులో వన్ లైఫ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభం -- ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని తాడుబందు ప్రాంతంలో ఏర్పాటు చేసిన "వన్ లైఫ్ ఫిట్‌నెస్ సెంటర్"ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈరోజు సాయంత్రం ప్రారంభించారు. చేతన్ ఏర్పాటు చేసిన ఈ ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో





స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచేందుకు ఇలాంటి సెంటర్లు అవసరమని పేర్కొన్నారు. వన్ లైఫ్ ఫిట్‌నెస్ సెంటర్ ద్వారా యువతతో పాటు స్థానిక ప్రజలకు నాణ్యమైన వ్యాయామ సదుపాయాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని తెలిపారు. అలాగే ఫిట్‌నెస్ సెంటర్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించే కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## వెల్జాల్‌లో చలివేంద్రం వద్ద రాగి అంబలి పంపిణీ




**తలకొండపల్లి మే04 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద సోమవారం సూరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి హామీ మేరకు మిత్రులు రాము,రాఘవేందర్,వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారులకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసుతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంకు దగ్గరికి వచ్చే ప్రజలకు చలివేంద్రం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ చలివేంద్రం వద్ద చల్లటి నీరు,మజ్జిగా,అంబలి తాగి ప్రజలు వారి దాహార్తిని తీర్చుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహ,రాఘవేందర్,చంద్రుడు,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల సమస్యల పై వెంటనే స్పందన చర్యల కోసం అడుగు ముందుకు

**ఉప్పల్ మే 04,( ప్రజా జ్యోతి ):** సోమవారం ఉదయం రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. విషయం: రామంతపూర్ చిన్న చెరువులో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాల దుస్థితి. రామంతపూర్ చిన్న చెరువులో ప్రజల ఆరోగ్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై పరికరాలు పూర్తిగా





దెబ్బతిన్నాయి. ప్రతిరోజూ ఈ జిమ్‌ను ఉపయోగించే మార్నింగ్ వాకర్స్, యువత, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విరిగిన పరికరాల వల్ల ప్రమాదాల ముప్పు పెరిగింది ప్రజల ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం పడుతోంది ఈ నేపథ్యంలో మహమ్మద్ రఫీక్ అధికారులను వివరించారు వెంటనే పరికరాలను మరమ్మతు చేయాలని అవసరమైతే కొత్త జిమ్ సామాన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. "ప్రజల సౌకర్యం, భద్రత పై ఎలాంటి రాజీ ఉండదు… సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. రామంతపూర్ ప్రజల తరపున త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్! ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగలి లింగం ఆదినారాయణ గౌడ్ లగుసాని శ్రీనివాస్ గౌడ్ నరసింహ గట్టయ్య ఎండీ షకీల్ చోటు బాయ్ సూరి ఐకాన్ రామంతాపూర్ డివిజన్ ఎన్ ఎస్ యు ఐ రామంతాపూర్ అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# భూసార పరీక్షలతోనే మెరుగైన దిగుబడులు





**- చేవెళ్లలో రైతు వారోత్సవాలు**

**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేవెళ్ల మండలంలోని రైతు వేదికలలో రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రైతు వారోత్సవాలలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటిస్తే దిగుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ మాట్లాడుతూ.. నేల ఆరోగ్య పరిరక్షణకు భూసార పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. భూసార పరీక్ష ఫలితాల కార్డులు పంపిణీ చేసి, వాటి ఆధారంగా ఎరువుల యాజమాన్యం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, పెద్దోళ్ల దయాకర్, తాళ్ళపల్లి నర్సింలు, కృష్ణ నాయక్, సర్పంచులు, గౌడిచర్ల శ్రీనివాస్, అశోక్, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. వివిధ గ్రామాల రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు బాల కోటేశ్వరరావు, రమ్య, ప్రతిభ, వరుణ్ కుమార్ రైతు వారోత్సవ కార్యక్రమాలను నిర్వహించగ మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**

**- బిజెపి సేవియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్**

**ఉప్పల్, మే 04,( ప్రజా జ్యోతి ):** వెంకటరెడ్డి నగర్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం వెంకటరెడ్డి నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని రాకను పురస్కరించుకుని వెంకటరెడ్డి నగర్ డివిజన్ నుండి భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని సూచించారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మోదీ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, సభకు ప్రజలను ఆహ్వానించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాస్ చారి, మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి జిల్లా పరిశీలకులు నటరాజ్ గౌడ్, సంజయ్ పటేల్, వల్లపు జగన్ యాదవ్, గడ్డం సాయి కిరణ్, చెల్లోజు ఎల్లాచారి తడకపల్లి ప్రవీణ్, దారం వెంకటేష్ గుప్తా,అశోక్ రాజా పెంటపల్లి వెంకన్న,ఇల్లిటం నర్సింహ్మ రెడ్డి,జి హరిబాబు ఆవుల సుధాకర్, పుచ్చుల అశోక్, ముసగంపల్లి శివ, సిహెచ్ బాలమణి,రాగి లతా రెడ్డి, గడ్డం భవాని, శీలం సుధా ,పలుగుల అంజయ్య పటేల్,కోటమర్తి వెంకటేష్, పీసరి శంకర్, పారుపల్లి హనుమంతారావు, బద్రీనాథ్, తునుకోజు ప్రభాకర్ చారి, లింగం చారి, కల్మకల్ల లింగం మల్లయ్య జెట్ట సాయి దీరజ్, గడ్డం వెంకట్ సాయి, తదితరులు పాల్గొన్నారు.



## గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి భరోసా





**ఉప్పల్ మే 04,( ప్రజా జ్యోతి ):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, హబ్సిగూడ కాంగ్రెస్ నేత కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు కట్టపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు భరోసా కల్పించారు ఒకవేళ చెరువుల సుందరీకరణలో భాగంగా మీ గుడిసెలు తొలగిస్తే.. పై అధికారుల తో మాట్లాడి మీకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించే బాధ్యత తీసుకుంటానని కంది శ్రవణ్ రెడ్డి హామీ ఇచ్చారు. హబ్సీగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు కట్ట పై గత కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించారు. అనంతరం స్థానికంగా నివసిస్తున్న ప్రజలతో మాట్లాడి చెరువు కట్టని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, ధర్మా నాయక్, కిషన్ నాయక్, లక్ష్మా రెడ్డి, మురళీ ముదిరాజ్, మాలు నాయక్, గుండు రాజన్న, వాసు నాయక్, సుమన్ నాయక్, సాయి కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి బస్ డిపోలో ఎర్ర జెండా ఎగిరింది...ఆర్టీసీ కార్మికుల గర్జన

**- కార్మిక హక్కుల కోసం ఐక్యతే మార్గం**

**-ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి**

**బాలానగర్, మే 04 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి బస్ డిపోలో సోమవారం కార్మికుల ఐక్యతకు ప్రతీకగా మారింది. మే డే సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ కార్మికులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కార్మిక హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీవితాలతో ఆటలాడ కూడదని తీవ్రంగా హెచ్చరించారు. కాంట్రాక్ట్ విధానాల పేరుతో ఆర్టీసీ సంస్థలను బలహీనపరచే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ "8 గంటల పని హక్కు కోసం పుట్టిన ఎర్ర జెండాను ఎప్పటికీ తగ్గనివ్వమని, 2, 14, 16 గంటల పని విధానాలను కార్మిక లోకం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర నాయకులు ప్రకాష్, కార్మిక నాయకుడు పి. శ్రీను సహా అనేక మంది ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఐఏఎస్ /ఐపీస్ వంటి సర్వీసులలో ఉద్యోగం సాధించడం ప్రత్యేకమైన గౌరవం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి అన్నారు.**





**ఉప్పల్, మే 04,( ప్రజా జ్యోతి ):** ఉప్పల్ డిపో దగ్గరలోని సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీ లో సివిల్స్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన కోచింగ్ అందిస్తున్నటువంటి శిగ్నతురె ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ఆర్ ఎస్ రెడ్డి ని అభినందించారు ఉప్పల్ ప్రాంతం నుంచి రాబోయే రోజుల్లో ఎక్కువ మందికి సివిల్స్ లో ర్యాంక్ రావాలని ఆకాంక్షించారు. ఐఏఎస్ ఐపీఎస్ వంటి సర్వీసులలో ఉద్యోగం సాధించడం ద్వారా ప్రత్యేకమైన గౌరవం దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ సిగ్నేచర్ ఐ ఏ ఎస్ అకాడెమీ ఈ ప్రాంతంలో ఉండటం ద్వారా యువత కోచింగ్ కోసం దూరప్రాంతలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే నాణ్యమైన కోచింగ్ అందుతుంది అని అభిప్రాయ పడ్డారు ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఆర్ ఎస్ రెడ్డి మాట్లాడుతూ తమ దగ్గరికి వచ్చిన ప్రతి విద్యార్థి ని భవిష్యత్ లో ఆఫీసర్ గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా మని అన్నారు. వివిధ ఏజ్ గ్రూప్స్ వారికి ప్రత్యేకమైన కోర్సులు అందిస్తున్నట్లు తెలిపారు.

## బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ గా పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్లుని సన్మానించిన జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి, మే 04 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ పద్మశాలి సంఘం సలహాదారుడు బిజ్జ వెంకటేశ్వర్లు మేడ్చల్ డిస్టిక్ బిసి దేవేలప్మెంట్ ఆఫీసర్ గా పదవి విరమణ పొందిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ఆయనను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందబంగా వారు మాట్లడుతూ బిజ్జ వెంకటేశ్వర్లు పదవిలో ఉంటకాలం తనవంతు బాధ్యతగా బిసి బిడ్డలకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని వారిని ఈ సందర్భంగా గౌరవంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వారిని పద్మశాలి సంఘ సభ్యులతోపాటు పాల్గొన్న వారిని సన్మానించుకోవడం ఆనందంగా వుందన్నారు.

# బీజేపీతోనే సమగ్ర అభివృద్ధి





**- మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం**

**- చేవెళ్లలో బీజేపీ జోష్.. ర్యాలీలు, బాణా సంచాతో సందడి**

**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి సాధించిన విజయంతో చేవెళ్లలో బీజేపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. దేశవ్యాప్తంగా అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రజలు పట్టం కట్టిన ఫలితమే ఈ విజయం అని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం పేర్కొన్నారు. ఫలితాలు వెలువడగానే పట్టణంలో కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి ర్యాలీలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బీజాపూర్ రహదారిపై భారీ ర్యాలీ చేపట్టారు. “భారత్ మాతాకీ జై”, “బీజేపీ జిందాబాద్”, “మోదీ నాయకత్వం వర్ధిల్లాలి” అంటూ నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుని, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ.. బీజేపీ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసమే ఈ విజయాలకు కారణమని అన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో వచ్చిన ఫలితాలు భాజపా విధానాలకు ప్రజల మద్దతుని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయికి చేరేలా పార్టీ శ్రేణులు మరింత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జ్ఞానేశ్వర్ వైభవ్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, మాణిక్య రెడ్డి, కృష్ణ గౌడ్, జై శంకర్, కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, పత్తి సత్య నారాయణ, చీర శ్రీనివాస్, అశోక్, విఠల్ రెడ్డి, కలెంల మహేందర్, మధుసూదన్ రెడ్డి, సంజీవ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మధుకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గణేష్, పాగా వెంకటేష్, శివ, రాఘవేందర్, రమేష్, బీరప్ప, శ్రీకాంత్ రెడ్డి, నగేష్, జైపాల్, శివ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, జై సింహా రెడ్డి, అంజి, నగేష్, మాణిక్యం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భాషిత జూనియర్ కాలేజ్ అక్రమ కార్యకలాపాలపై అధికారులకు ఎన్ ఎస్ యు ఐ గట్టి హెచ్చరిక

- ఏదైనా ప్రమాదం జరిగాకే అధికారులు మేల్కొంటారా
- అక్రమ క్యాంపస్ పై వెంటనే తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గొల్ల జాన్



NATIONAL STUDENTS UNION OF INDIA
TELANGANA STATE
Office : 1st Floor, Gandhi Bhavan, Nampally, Hyderabad-500 001, T.S.

GOLLA JOHN
Telangana State General Secretary (Elected)
Cell : 9700444090
Email : nsuigollajohn@gmail.com

Date : 30/04/2026

:: 2 ::

Despite multiple complaints submitted to the Board of Intermediate Education, no corrective action has been taken. There are credible concerns that certain officials have abused their authority by granting or overlooking illegal permissions, which amounts to misconduct and corruption, warranting investigation under applicable service rules and the Prevention of Corruption Act, 1988.

Additionally, the premises are being misused for commercial purposes, with parts of the building reportedly leased to a private hostel (Wipro Academic Hostel) operating as a co-educational accommodation facility. This is a clear violation of zoning, educational regulations, and safety norms, raising serious concerns about student welfare, security, and legality.

In light of the above grave violations, I hereby demand the following immediate actions:

1. Constitute a joint inspection involving Fire Department, GHMC/municipal authorities, and the Education Department.
2. Immediate sealing of the premises under relevant provisions if found operating without Fire NOC and statutory approvals.
3. Initiation of criminal proceedings against the management under the Telangana Fire Service Act, IPC Sections 336, 337, 338, and 188, and other applicable laws.
4. Departmental inquiry and suspension of officials involved in granting or facilitating illegal permissions.
5. **Cancellation of affiliation/recognition** of the institution by the Board of Intermediate Education.

Please note that continued inaction despite prior complaints will compel us to pursue further remedies, including escalation to higher authorities, filing complaints before vigilance agencies, and initiating proceedings before the Hon'ble High Court.

This matter involves the safety and lives of students and cannot be treated lightly. I request your office to take immediate and stringent action in accordance with law.

Thanking you.

Yours sincerely
(Golla John)

కలెక్టర్ కార్యాలయము
30 APR 2026






**కూకట్ పల్లి, మే 04 (ప్రజా జ్యోతి) :** భాషిత జూనియర్ కాలేజ్ అక్రమంగా క్యాంపస్ నిర్వహిస్తూ, వందలాది మంది విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న విషయంపై జిల్లా పరిపాలన నిర్లక్ష్యాన్ని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు మరోసారి ఫిర్యాదు సమర్పించిన ఆయన, అక్రమంగా నడుస్తున్న క్యాంపస్‌ను వెంటనే సీజ్ చేసి, కాలేజ్ యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా కలెక్టర్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, ఇతర సంబంధిత విభాగాలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెన్ని ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటారు? ఏదైనా ప్రమాదం జరిగాకే అధికారులు మేల్కొంటారా? అని గొల్ల జాన్ ప్రశ్నించారు. కాలేజ్ యాజమాన్యం ఫైర్ సేఫ్టీ నిబంధనలు, అవసరమైన అనుమతులు సహా అనేక నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నప్పటికీ, రాజకీయ పరిరక్షణతో, పరిపాలనా నిర్లక్ష్యంతో కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆయన హెచ్చరించారు.

ఈ తీవ్రమైన సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఎన్ ఎస్ యు ఐ మౌనంగా ఉండదని, విద్యార్థుల భద్రత కోసం రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తాం అని అన్నారు. అక్రమ క్యాంపస్‌పై వెంటనే తనిఖీలు చేసి మూసివేయాలి, కాలేజ్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, చర్యలు తీసుకోని బాధ్య అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఎన్ ఎస్ యు ఐ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని గొల్ల జాన్ స్పష్టం చేశారు.

## తోల్కట్టలో భూకుంభకోణం బట్టబయలు..!

**- అసైన్డ్ భూములతో కోట్ల దందా!**

**- పేదల భూములు కాజేసి కంపెనీలకు రిజిస్ట్రేషన్లు.. కలెక్టర్‌కు ఫిర్యాదు**

**చేవెళ్ల, మే 4(ప్రజా జ్యోతి):**ంచేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామంలో ప్రభుత్వ అసైన్డ్ భూములపై భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పేదల భూములను చౌకగా కాజేసి, పట్టాలుగా మార్చి కోట్ల రూపాయలకు విక్రయిస్తున్న భూ కుంభకోణంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత ప్రభుత్వ కాలంలో దళారులు పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా తీసుకుని ఎకరాకు రూ.5--6 లక్షలకే అసైన్డ్ భూములను సేకరించి, అనంతరం వాటిని పట్టాలుగా మార్చి కంపెనీల పేర్లపై రిజిస్ట్రేషన్లు జరిపారు. తర్వాత ఆ భూములను లేఅవుట్లు, ఫామ్ హౌస్‌లు, పామ్ ల్యాండ్స్‌గా మార్చి ఎకరాకు రూ.3 కోట్ల వరకు అమ్మకాలు జరుపుతున్నట్లు ఆరోపించారు. సర్వే నంబర్ 107లో (12 ఎకరాలు 16 గుంటలు) జరిగిన అక్రమాలు మరింత తీవ్రమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 4 ఎకరాలు 4.39 గుంటల భూమిని ఒక ప్రైవేట్ కంపెనీ డైరెక్టర్ అసలు పట్టాదారులను మోసం చేసి, తెల్ల కాగితాలపై అగ్రిమెంట్లు తీసుకుని, తెలియకుండా నో అబ్జెక్షన్ పత్రాలు పొందినట్లు తెలిపారు. స్వల్ప మొత్తంలో డబ్బు చెల్లించి, రిజిస్ట్రేషన్ సమయంలో అసలు విషయాలను నమోదు చేసి భూమిని స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.



పాత రికార్డుల ప్రకారం ఈ భూమి ప్రభుత్వ లావాణి ఖాతాగా ఉండగా, సరైన ప్రొసీడింగ్స్ లేకుండా పేరుమార్పులు జరిగాయని తెలిపారు. అంతేకాకుండా అసలు విస్తీర్ణం కంటే 2 ఎకరాలు అదనంగా ఆన్లైన్ రికార్డుల్లో చూపబడుతుండటం కూడా అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు. ఈ అంశంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పూర్తి స్థాయి చర్యలు తీసుకోలేదని, కొంత మేర డిమార్కేషన్ చేసిన తరువాత కబ్జాదారులు అధికారులు, గ్రామస్తులు, మీడియాపై కేసులు వేస్తున్నారని ఆరోపించారు. కావున, ఈ భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి, అసైన్డ్ భూములను పిఓటి చట్టం ప్రకారం తిరిగి ప్రభుత్వ అధీనంలోకి తీసుకుని అసలు లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. భూ కబ్జాల్లో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద కూలీల జీవనాధారం అయిన ఈ భూములను రక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**తలకొండపల్లి మే04 (ప్రజాజ్యోతి);** ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని జూలపల్లి మాజీ సర్పంచ్ వాడ్యాల జైపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముదిగొండ జ్ఞానేశ్వరిసంజీవ దంపతులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగింది.ఇట్టి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం నాయకులతో కలిసి వాడ్యాల జైపాల్ రెడ్డి ముగ్గుపోసి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్దండ శ్రీరాములు,పోలమోని శ్రీనివాసులు,ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్,వార్డు సభ్యులు ఆకుల సాయి కుమార్,ముదిగొండ సంజీవ నాయకులు ముదిగొండ శేఖర్,శాంతయ్య,చిన్న జంగయ్య,ఇంద్రకంటి అరుణ్ గౌడ్,చింటూ,మేస్త్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను మర్యాదపూర్వక కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్




**కూకట్ పల్లి, మే 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నూతన జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి సింగ్ ను రమేష్ అభినందనలు తెలియజేశారు. మయాంక్ నేతృత్వంలో కూకట్ పల్లి జోన్ సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా రమేష్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, తూము సంతోష్, లక్ష్మయ్య, నారాయణ, రంగమోహన్ సాయితులసి తదితరులు పాల్గొన్నారు.

## మాదాయిపల్లి అంగన్వాడిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**తలకొండపల్లి మే04 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని మాదాయిపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో సోమవారం గ్రామ సర్పంచ్ గుళ్ళా సుధాకర్,ఉపసర్పంచ్ చిల్కం ఆంజనేయులు,అంగన్వాడీ కార్యకర్త పద్మల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరుపుకున్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న 5 మరియు 6ఏళ్ల చిన్నారులు ప్రాథమిక పాఠశాలల్లో అడుగుపెట్టే ముందు ఉత్సాహాన్ని నింపేందుకు నిర్వహించే వేడుకలే ‘గ్రాడ్యుయేషన్ డే’గా జరిపినట్లు సర్పంచ్ తెలిపారు.మాదాయపల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డేనీ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు ఆయా కేంద్రాలలో అక్షరాభ్యాసం పూర్తి చేసుకున్న ఐదేళ్లలోపు పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి ప్రాథమిక పాఠశాలల్లో అడ్మిషన్లు చేయిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో గ్రేడ్లు ప్రకటించి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు.వేసవి సెలవుల దృష్ట్యా పౌష్టికాహారాన్ని వారి తల్లులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగనవాడీ ఆయాలు,గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## పశ్చిమ బెంగాల్ లో బిజెపి ఘన విజయం... జీహెచ్ఎంసీ ఎన్నికలే తరువాయి

**- బీజేపీ సీనియర్ నేత కంచి మహేందర్ ధీమా**



**బాలానగర్, మే 04 (ప్రజా జ్యోతి) :** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయాన్ని చారిత్రాత్మక మలుపుగా అభివర్ణిస్తూ, పార్టీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. “బెంగాల్‌లో సాధించిన విజయంతో దేశ రాజకీయ దిశ మారింది. అదే జోష్‌తో ఇప్పుడు మా లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఎన్నికలని స్పష్టం చేశారు. ఫతేనగర్ డివిజన్‌లో ఆయన ఆధ్వర్యంలో జరిగిన సంబరాలు ఉత్సాహంగా సాగాయి. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకుని క్రాకర్స్ కాల్చుతూ, ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ, “బెంగాల్‌లో చూపించిన ప్రజా మద్దతు జిహెచ్ఎంసి లోనూ పునరావృతమవుతుంది. ఫతేనగర్ డివిజన్ సహా మొత్తం హైదరాబాద్‌లో బీజేపీ విజయం ఖాయం” అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానీష్, రమేష్, గుప్తా, ఉష, దినేష్, చింటూ, మహాలక్ష్మి, గోపాల్, దశరత్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సంబరాల మధ్య కాషాయ శక్తి మరింత బలపడుతోందని నాయకులు పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలాలి

- రాష్ట్ర నాయకులు మర్పల్లి అంజయ్య యాదవ్
- మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల సన్నాహక సమావేశం
- మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి
- మూడు రాష్ట్రాల ఘనవిజయంతో నాయకుల సంబరాలు



**యాచారం, మే 04 (ప్రజాజ్యోతి):** ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల బిజెపి శ్రేణులు పిలుపునిచ్చారు. ఈనెల 10న ప్రధాని మోడీ సికింద్రాబాద్ రానున్న నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు సన్నాహక సమావేశం నిర్వహించారు. పాల్గొన్న రాష్ట్ర నాయకులు మర్పల్లి అంజయ్య యాదవ్ మాట్లాడారు. మోడీ పర్యటన నేపథ్యంలో మోడీ పాల్గొని బహిరంగ సభలో గ్రామాల్లోని బిజెపి శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలాలని చెప్పారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఘనవిజయం సాధించినందుకు నాయకులంతా బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మధుకర్ రెడ్డి, ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు తాంద్ర రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు నాగిని యాదయ్య, ఆంబోజి జగదీశ్ యాదవ్, గోగికర్ రమేష్, డెరంగుల రాజు, నడికుడి కృష్ణ, పలువురు బిజెపి సర్పంచులు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**యాచారం, మే 04 (ప్రజాజ్యోతి):** మొండి గౌరెల్లి సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి పాలకవర్గంతో కలిసి సోమవారం తహసిల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వేను మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, మాజీ వార్డు సభ్యులు ఎట్టి లక్ష్మయ్య అడ్డుకున్నారని సర్వేను అడ్డుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. గతంలో ప్రభుత్వ సర్వే నెంబర్ 127 లో అక్రమంగా దాదాపు 5 ఎకరాల భూమిని కబ్జా చేసి తద్వారా సదరు భూమిలో అక్కడక్కడ నిర్మాణాలు చేపట్టి పైపెచ్చు చేపట్టిన నిర్మాణాలకు ఇంటి నెంబర్లు తీసుకున్నారని విన్నవించారు. ఈ విషయమై ఇటీవల ఆర్డీవో, ఎంపీఓతోపాటు తమరి దృష్టికి కూడా తీసుకువచ్చామని తహసిల్దార్ తో గుర్తు చేశారు. వెంటనే వీరిపై చర్యలు తీసుకొని అనంతరం సర్వే ప్రారంభించాలని వినతిలో కోరారు. వినతి అందజేసిన వారిలో ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు పలువురు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకుని జేసీబీ డ్రైవర్ ఆత్మహత్య



**బాలానగర్, మే 04 (ప్రజా జ్యోతి) :** భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న కుటుంబ కలహాలు ఒక వ్యక్తి ప్రాణాలు తీసిన దుర్ఘటనగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ టి. నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్ జిల్లా గగలపల్లి గ్రామానికి చెందిన ఎన్. అశోక్ గౌడ్ (34) వృత్తిరీత్యా జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జీవనోపాధి కోసం సుమారు నెల రోజుల క్రితం కుటుంబంతో కలిసి ఫిరోజ్ గూడకు వలస వచ్చాడు. అతనికి భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈమేరకు ఇటీవల ఇరువురికి ఈ మధ్య కాలంలో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ కుటుంబ కలహాల వల్ల అశోక్ గౌడ్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు స్థానికంగా సమాచారం. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కుటుంబ కలహాలు ఎంతటి ప్రమాదానికి దారితీస్తాయో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. కుటుంబ సభ్యులు సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం మంచిదని సూచించారు.

## సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'

- ఆర్‌డీఓ పార్థసింహారెడ్డి
- ప్రజావాణిలో 7 దరఖాస్తుల స్వీకరణ



**చేవెళ్ల, మే 4 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చేవెళ్ల ఆర్‌డీఓ పార్థసింహారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేవెళ్ల డివిజన్ పరిధిలో ప్రతి సోమవారం ఆర్‌డీఓ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ప్రజలకు, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆర్‌డీఓ సూచించారు. ఈ సందర్భంగా మొత్తం 7 దరఖాస్తులు అందాయి. శాఖల వారీగా హౌసింగ్ విభాగానికి 4, పీడబ్ల్యూడీ పెన్షన్‌కు 1, ఎస్సీ కార్పొరేషన్‌కు 2 వినతులు వచ్చాయి. ప్రతి ఫిర్యాదును పరిశీలించి నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆర్‌డీఓ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజావాణిలో ప్రజల త్వరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రైతులు పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలి

- శాస్త్రవేత్తలు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ వరప్రసాద్
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.. రైతులతో ముఖాముఖి
- రైతు వేదికల్లో జోరుగా రైతు వారోత్సవాలు ప్రారంభం
- రైతులకు భూసార ఆరోగ్య పరీక్షల కార్డుల పంపిణీ
- నేలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేసిన రైతులు
- వరి రకాల సాగులో సస్యరక్షణ చర్యలపై అవగాహన
- సహజసిద్ధమైన సాగు ద్వారా పెట్టుబడుల నియంత్రణ
- ఎరువుల యాజమాన్యంతో తెగుళ్ల పురుగుల నివారణ





**యాచారం, మే 04 (ప్రజాజ్యోతి):** రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని పరీక్షలతో పోషకాల లోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించవచ్చని శాస్త్రవేత్తలు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ వరప్రసాద్ చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మాల్, మేడిపల్లి, యాచారం, చౌదర్పల్లి క్లస్టర్లలోనీ రైతు వేదికల వద్ద సోమవారం రైతు వారోత్సవాలు, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు వరి సాగులో సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. సమయానికి అనుగుణంగా పంటలను పరిశీలించడంతో తెగుళ్లు, పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టవచ్చని సూచించారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి భూసార పరీక్షల వాలంటీర్లను నియమించిందని రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి తద్వారా భూసార పరీక్ష కార్డుల ద్వారా పోషక లోపాలను గుర్తించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వైపు రైతులు దృష్టి సారించాలని సహజసిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. సరైన పద్ధతిలో సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం పాటిస్తే చాలావరకు తెగుళ్లు, పురుగుల బెడద ఉండదని చెప్పారు. రైతుల వద్ద నుంచి సేకరించిన మట్టి నమూనాలకు గాను మట్టిని పరీక్షించి ఫలితాల కార్డులను రైతులకు అందజేశారు. రైతులంతా ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని, ఇది మానవాళి మనుగడకు ఎంతో అవసరమని చెప్పారు. అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము చేయకూడదని, విడతల వారీగా వాడడం వల్ల మొక్కలు సమతుల్యంగా పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఎరువుల యాజమాన్యం, పోషకాల సమతుల్యత, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల వ్యవసాయ అధికారి రవినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు

- కేశంపేట్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు.
- ముఖ్య అతిథి గా హాజరైన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**కేశంపేట మే 4 (ప్రజా జ్యోతి):** కేశంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలను బాణసంచెలు పేల్చి నినాదాలు చేస్తూ ఘనంగా విజయోత్సవ సంబరాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు ఈ విజయోత్సవ సంబరాలను పురస్కరించుకొని ఎంపీ డీకే అరుణ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు పంచారు పశ్చిమబెంగాల్ అస్సాం పుదుచేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా మెయిన్ కూడలిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు మండల పరిధిలోని గ్రామాల నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ వేడుకలు సంబురంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షులు నరసింహ యాదవ్ సీనియర్ నాయకులు లింగయ్య తలసాని పాండురంగారెడ్డి బాయిగడ్డ ఎల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి తట్టేపల్లి నరసింహ మాజీ అధ్యక్షులు బాలాజీ శ్రీనివాస్ జట్టూరు గోపాల్ రెడ్డి తలసాని పవన్ కుమార్ రెడ్డి కర్రెడ్ల నరేందర్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

మరియు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా బాణసంచా తో అంబేద్కర్ చౌరస్తాలో విజోయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేశంపేట్ మండల పరిసర గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ విజయోత్సవ వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు... ఈ కార్యక్రమంలో మండల మాజీ బీజేపీ అధ్యక్షులు, పసుల నర్సింహయాదవ్ , రొల్ల రఘురాం గౌడ్, సీనియర్ నాయకులు సిలివేరు లింగయ్య, తలసాని పాండు రంగ రెడ్డి,బైగడ్డ ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి తట్టే పల్లి నరసింహ,యువమోర్చ మాజీ అధ్యక్షులు పాలది శ్రీనివాస్,జెట్టూరి గోపాల్ రెడ్డి,తలసాని పవన్ కుమార్ రెడ్డి, కరెడ్ల నరేందర్ రెడ్డి,కడియాల అంజయ్య, కృష్ణ యాదవ్, పరేషా యాదవ్, కంలేకర్ మహేందర్ జి,కార్తీక్, పొచమొని నవీన్, శివకుమార్,బద్కు వేణుగోపాల్,దాసరి మహేష్, తదితరులు పాల్గొని ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

## అల్వాల్ డౌటన్ బజార్‌లో హిందూ సమ్మేళనం ఏర్పాటుకు సన్నాహాలు పూర్తి

హిందూ సమాజ చైతన్యానికి సమ్మేళన సమితి ఏర్పాటు -- మే 9న మహాసమ్మేళనం



**అల్వాల్, మే 4 (ప్రజా జ్యోతి):** హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయడం, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం లక్ష్యంగా అల్వాల్ డౌటన్ బజార్ పరిసర ప్రాంతాల్లో హిందూ సమ్మేళన సమితిని ఏర్పాటు చేసినట్లు స్థానిక కాలనీల ప్రజలు తెలిపారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు దేశభక్తిని పెంపొందించేందుకు ఈ సమితి కీలక పాత్ర పోషించనుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు డౌటన్ బజార్‌లోని గణపతి ఆలయం మరియు వేణుగోపాల స్వామి ఆలయాల మధ్య ఉన్న ఖాళీ ప్రదేశంలో భారీ హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సమితి సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా హిందూ బంధువులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సామాజిక మరియు సాంస్కృతిక విలువలను బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు పవన్ కుమార్ యాదవ్, కార్యదర్శి వినోద్ , కోశాధికారి హరి శంకర్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ , లడ్డు , నాగరాజు, మహిళా కార్యదర్శి శ్రీమతి చంద్రకళ మరియు ఇతర సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం పరిసర కాలనీల ప్రజలను వ్యక్తిగతంగా కలుసుకొని ఈ సమ్మేళనంలో పాల్గొనాలని ఆహ్వానించారు.

సభ్యులు మాట్లాడుతూ, ఈ హిందూ సమ్మేళనం ద్వారా సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో సాంప్రదాయ విలువలు, దైవభక్తి మరియు దేశభక్తిని పెంచేందుకు ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో సమాజంలో పెరుగుతున్న విభేదాలను తొలగించి, పరస్పర సహకారంతో ముందుకు సాగేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు వంటి అనేక అంశాలు ఉండనున్నాయని నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా యువత మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అల్వాల్ డౌటన్ బజార్ పరిసర ప్రాంతాల్లో మొదటిసారిగా ఇలాంటి విస్తృత స్థాయి హిందూ సమ్మేళనం జరగనున్న నేపథ్యంలో స్థానికుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ఇది దారితీయనుందని సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- రోజుకు ఒక పూట చిరు ధాన్యాల భోజనం జాతీయ మిషన్ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ కు చెందిన లోక్‌సభ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఱ ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున మద్దతు




(L-R) Mr. V. Sandeep Kumar, Business Manager, Nutrihub; Dr. Veeresh S Wali, Chief Business Manager, Nutrihub; Dr. Bharath Reddy, Founder & CEO, Millet Marvels; Esteemed Guest Sri Janampalli Anirudh Reddy, Hon'ble MLA, Jadcherla, Telangana; Dr. C. Tara Satyavathi, Director, ICAR-IIMR; Dr. J. Stanley, CEO, Nutrihub & PS, ICAR-IIMR; & Mr. Shyam Prasad Reddy, Engineer (Retd.), Irrigation Dept. at the unveiling of the nationwide movement towards mindful eating and sustainable living 'One Meal A Day with Millets', today at IIMR, Rajendranagar, the initiative is led by millet marvels, Indian Institute of Millets Research (ICAR-IIMR) & Nutrihub.

**శేరిలింగంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి):** ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించే లక్ష్యంతో మిల్లెట్ మార్వెల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్), న్యూట్రీహబ్ సహకారంతో 'రోజుకు ఒక పూట చిరు ధాన్యాల భోజనం జాతీయ మిషన్‌ను రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ లో తెలంగాణకు చెందిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు.దీని ద్వారా చిరు ధాన్యాల వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీసే ఉద్యమంగా రూపుదిద్దడం లక్ష్యం. ఈ మిషన్‌కు ఆంధ్రప్రదేశ్ కు చెందిన లోక్‌సభ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఱ ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున మద్దతు తెలిపారు.ఆయన ఒక వీడియో సందేశం ద్వారా రోజు వారీ ఆహారంలో చిరు ధాన్యాలను చేర్చాలని పిలుపునిచ్చారు.ఆరోగ్యకరమైన భారత నిర్మాణానికి దోహదపడే ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మిల్లెట్ మార్వెల్స్‌ను అభినందించారు. ప్రతి వ్యక్తి ప్రతి ఇంట్లో మిల్లెట్ల వినియోగాన్ని పెంచాలని ఈ వినూత్న కార్యక్రమం పిలుపునిస్తోంది.ఇది భారతదేశ పోషకాహార రంగాన్ని మార్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పవచ్చు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి అనుగుణంగా దేశవ్యాప్తంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి రూపొందించబడింది.ఈ సందర్భంగా ప్రతిరోజూ ఒక మిల్లెట్ ఆధారిత భోజనాన్ని తమ ఆహారంలో చేర్చుకోవాలని, మిల్లెట్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, మరో ముగ్గురిని ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలని ప్రతిజ్ఞ చేశారు.చైన్ పద్ధతిలో జరిగే ప్రచారం ద్వారా ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించి, తరువాత అంతర్జాతీయ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా మిల్లెట్ మార్వెల్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ భరత్ రెడ్డి మాట్లాడుతూ రోజుకు కనీసం ఒక భోజనం చిరుధాన్యాలతో తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. తద్వారా జీవనశైలి వ్యాధులను తగ్గించుకోవచ్చున్నారు. ఈ మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వైపు మార్పును ప్రేరేపించడం, సంప్రదాయ చిరు ధాన్యాల ప్రాముఖ్యతను ఆధునిక ఆహారంలోకి తీసుకు రావడం, దీర్ఘకాలిక ప్రజారోగ్యం, సుస్థిరతకు దోహదపడడం మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి, న్యూట్రీహబ్ డైరెక్టర్, సీఈఓ డాక్టర్ జే స్టాన్లే తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి జైలు శిక్ష జరిమానా



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 04 (ప్రజాజ్యోతి)** రెండు సంవత్సరాల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి కోర్టు జైలు శిక్షతో పాటు జరిమానా విధించిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుల్షన్ సహాని (22) పెయింటర్. 19 జనవరి 2022 సంవత్సరంలో హయత్ నగర్ లోని ఓ నిర్మాణ ప్రదేశంలో పనిచేస్తున్న నిందితుడు అక్కడ ఉన్న రెండు సంవత్సరాల బాలికను మోసపూరితంగా తీసుకువెళ్లి బాలికపై అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టి నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో నిజాన్ని నిరూపించారు. గౌరవ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి అత్యాచారం ఫాక్స్ కేసుల స్వరిక్త విచారణ కోసం సోమవారం రంగారెడ్డి జిల్లా కోర్టు ఎల్బీనగర్ నిందితుడు గుల్షన్ సుహాని నిందితుడిగా నిర్ధారించి ఐదు సంవత్సరాల కారాగార శిక్షతో పాటుగా ఐదు వేల రూపాయలు జరిమానా విధించింది. బాధితురాలికి 1,50,000 రూపాయల పరిహారం మంజూరు చేయడం జరిగిందని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.

## రాష్ట్రాల ఫలితాల్లో బీజేపీ ప్రభంజనం - ఓల్డ్ బోయినపల్లిలో సంబరాలు

ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో సంబరాలు



**బోయిన్ పల్లి, మే 4.(ప్రజా జ్యోతి):** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ముఖ్యంగా వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రంలో కూడా బీజేపీకి ప్రజలు మద్దతు తెలుపుతూ కాషాయ జెండా ఎగురవేయాలని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టమైంది.అలాగే అస్సాం మరియు పుదుచ్చేరిలో కూడా బీజేపీ విజయయాత్ర కొనసాగుతోంది. ఈ విజయాలకు నరేంద్ర మోదీ నాయకత్వమే ప్రధాన కారణమని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కూడా మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లలో కూడా కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

ఈ విజయోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి, భాజా భజంత్రీలతో కార్యకర్తలు ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్, సాయి, కార్తీక్, రమేష్, అశోక్, శంకర్, వెంకటేష్, హర్జీత్ సింగ్, అంజన్న, నర్సింహా, వెంకట్, అరుణ్, తేజ, మహేందర్, శ్రీను, రవి, మల్లేష్, కనుకన్న, భరత్, ప్రేమ్, ఆకాశ్, రాజు, వరుణ్ ప్రసాద్, ప్రమోద్, శ్రీకాంత్, చిన్న, హేమంత్, రాకేష్, సందీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగ కార్మికుల పిల్లల కోసం దేశంలోనే తొలిసారిగా వర్క్ సైట్ స్కూల్

-మొదటిపేజీ తరువాయి

రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ను కూడా ఒక బాధ్యతగా తీసుకుంటామని సీఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. బతుకుతెరువు కోసం వలస వచ్చిన కార్మికుల పిల్లలకు కనీస హక్కులు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేసిన సైబరాబాద్ సీపీ ని ఆమె అభినందించారు. ఈ పిల్లలకు విలాసవంతమైన జీవితం ఇవ్వలేకపోయినా, ఒక మంచి వాతావరణాన్ని, భద్రతను కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజపుష్ప ఫౌండేషన్ పుష్పలీల మాట్లాడుతూ... ప్రస్తుతం ఈ క్యాంప్ లో జార్ఖండ్, ఒడిశా,యూపీ, అస్సాం వంటి రాష్ట్రాల నుండి వచ్చిన 58 మంది పిల్లల కోసం ప్రత్యేక విద్యా వసతులు కల్పించామన్నారు. వీరి కోసం విద్యాశాఖ నుండి ఒకరు, రాజపుష్ప ప్రాపర్టీస్ తరపున ఒక మహిళా టీచర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేశంలోనే ఈ తరహాలో ఒక పూర్తిస్థాయి పాఠశాలను వర్క్ సైట్ వద్ద ప్రారంభించడం ఇదే మొదటిసారి కావచ్చునని ఆమె అభిప్రాయపడ్డారు.రాబోయే రోజుల్లో ఇటువంటి పాఠశాలలను రాజపుష్ప ఫౌండేషన్ తరపున శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసి, కార్మికుల బిడ్డలకు విద్యా ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆమె స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ... వలస కార్మికుల బిడ్డలందరికీ విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.సమగ్ర శిక్షా అభియాన్ కింద లేబర్ క్యాంపుల్లోని పిల్లలకు పాఠశాల వసతి కల్పించి, వారు చదువుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు విద్యా హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని,భవిష్యత్తులో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. మధ్యాహ్న భోజన వసతి కూడా అక్షయ పాత్ర ద్వారా అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్,రాజ పుష్ప ఎండి మహేందర్ రెడ్డి, నార్సింగి ఎస్‌హెచ్‌ఓ హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ గారికి శుభాకాంక్షలు

**పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి



హైదరాబాద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ గారిని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు ఇతర సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చేవెళ్ల అభివృద్ధిపై సీఎంతో ఎమ్మెల్యే చర్చ

చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):



చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న వివిధ పనుల పురోగతిపై సీఎంకు వివరించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# ఉచిత మంచినీటి చలివేంద్రం ప్రారంభోత్సవం

- ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి: బీసీ నాయకులు బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యం. తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీష్ గౌడ్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ రఘుపతి రెడ్డి బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.

మియాపూర్ న్యూ కాలనీ శివాలయం దేవాలయం ఆర్టిసి బస్ స్టాప్ దగ్గర ముఖ్య కూడలి బస్ స్టాప్ దగ్గరలో ఈరోజు కాంగ్రెస్ నాయకులు బిసి ఉపాధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం స్థాపించడం జరిగింది. ఎండలో మండుటెండలో ప్రజల దాహార్తి తీర్చడానికి ముఖ్యంగా బస్టాండ్ లో ఉన్న ప్రజల కోసం చలివేంద్రమును స్థాపించడం జరిగింది ప్రారంభించడానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ కార్పొరేటర్ రఘుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడుస్తున్నందున ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా మనమందరం పనిచేయాలని ఎండాకాలంలో ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం స్థాపించడం సంతోషించదగ్గ విషయం మంచి పనులు ఎవరు చేసినా దానికి మనం సహకరించాలని కాంగ్రెస్ వాదులను ప్రజానీకానికి కోరడం జరిగింది. అదేవిధంగా జగదీష్ గౌడ్ జైపాల్, రఘుపతి రెడ్డి ,పెద్దలు అనేకమంది కూడా ప్రసంగించి మనది ప్రజా పాలన కాబట్టి ప్రజల కోసం సంక్షేమ దృష్టి పెట్టుకొని తప్పకుండా ప్రజలకు సాయం చేద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ముఖ్య కార్యకర్తలు ముందు ఉండాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ... ప్రజా పాలనలో వేసవి ఎండాకాలం నీటి ఎద్దడి రావచ్చునని కొన్ని కాలనీలో నీళ్లు సరిగా అందడం లేదని పేదల బస్తీలో ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించాలని,అన్ని సంక్షేమ పథకాలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని విద్య వైద్యంలో కూడా దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలు సెలవుల్లో ఆడపిల్లలకు ఇబ్బంది కాకుండా బాత్రూంలు కట్టించడం మిగతా అన్ని కార్యక్రమాలు చేసి ప్రజల మన్నన పొందాలని పేదలకు వైద్య సహాయం అందించాలని కాంగ్రెస్ పార్టీకి విన్నవిస్తూ ప్రజలు కూడా ముందుండి తమ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారుల రాజకీయ నాయకుల దృష్టికి తీసుకొని రావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు మహిళా అధ్యక్షురాలు మహిళలు యువకులు బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి,బేరి చంద్రశేఖర్ యాదవ్, బిఎస్ఎన్ కిషోర్ యాదవ్,వాసు ప్రభాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రవీందర్ అనేకమంది కాంగ్రెస్ నాయకులు ప్రజానీకం పాల్గొని చెలివేంద్రం ప్రారంభోత్సవం ను విజయవంతం చేయడం జరిగింది ఇందులో పాల్గొన్న నాయకులకు ముఖ్య కార్యకర్తలకు అందరికీ ముద్దంగుల తిరుపతి,శాలువాలతో సన్మానం చేసి చలివేంద్రం ప్రారంభించారు.

# మచ్చ బొల్లారం 191 డివిజన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరు -- కార్యకర్తలకు దిశానిర్దేశం

**అల్వాల్, మే 4 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ సర్కిల్‌లో ఉన్న మచ్చ బొల్లారం 191 డివిజన్‌లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సంస్థాగత ఎన్నికల భాగంగా విస్తృత స్థాయి సమావేశం సోమవారం ఘనంగా జరిగింది. సిటిజన్ కాలనీలోని మాంగల్యం బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు కీలకమని స్పష్టం చేశారు. గ్రామం నుండి డివిజన్ స్థాయి వరకు బలమైన కమిటీలను ఏర్పాటుచేయడం ద్వారా పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేస్తే పార్టీ మరింత ప్రజల్లోకి వెళ్లి విశ్వాసాన్ని సంపాదించగలదని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రతి ఇంటికీ పార్టీ ఆలోచనలను చేరవేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కొత్త సభ్యులను ఆకర్షించడంతో పాటు, ప్రస్తుత సభ్యులను చైతన్యపరచడం ద్వారా పార్టీకి బలమైన స్థంభాలు నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.





అదేవిధంగా, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR - - Special Intensive Revision) ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను ఎమ్మెల్యే శ్రద్ధగా విన్నారు. వారి సూచనలను గౌరవిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, టోపీ ఆనంద్, ఖలీల్, తోట నరేందర్ రెడ్డి, అరుణ్ రావు, శేఖర్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, అతిక్ బాయ్, జావేద్, పవన్, రేవంత్ రెడ్డి, శరణ్ గిరి, నార్ల సురేష్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, ఆరిఫ్, రెహ్మత్ ఖాన్, సులోచన, వర్షా, శారద, సబిత తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# అల్వాల్ మెయిన్ రోడ్‌లో ప్రమాదకర మాన్‌హోల్‌కు శాశ్వత పరిష్కారం

- తుడిమెల్ల మల్లికార్జున చొరవతో దీర్ఘకాలిక మరమ్మతులు పూర్తి -- ప్రయాణికులకు ఉపశమనం

అల్వాల్ మే 4 (ప్రజా జ్యోతి)

అల్వాల్ కౌకూరు మెయిన్ రోడ్‌లో హనుమాన్ దేవాలయం సమీపంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెట్టిన ప్రమాదకర మాన్‌హోల్ సమస్యకు చివరకు శాశ్వత పరిష్కారం లభించింది. మా డైనమిక్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో, స్థానిక ప్రజల సమస్యలపై స్పందిస్తూ ఈ పనులను విజయవంతంగా పూర్తి చేశారు.

ఈ ప్రాంతంలో ఉన్న మాన్‌హోల్ చాలా కాలంగా దెబ్బతిన్న స్థితిలో ఉండి, పెద్ద ఓపెన్ గుంతగా మారి రోజువారీ ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగించేది. వర్షాకాలంలో మరింత ప్రమాదకరంగా మారి, వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడేవి. గతంలో పలుమార్లు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదు.

ఈ సమస్యను స్థానిక ప్రజలు మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మల్లికార్జున, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ శ్రీ సంచిత్ గంగ్వార్ అధికారిక వినతి పత్రం సమర్పించి, స్థలాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై స్పందించిన సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్ , సంబంధిత ఇంజనీరింగ్ బృందంతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించి తక్షణ చర్యలు ప్రారంభించారు.

ఇకపోతే భర్గాపేట్ సర్కిల్ నుండి కౌకూరు బస్ స్టాప్ వరకు తీవ్రంగా దెబ్బతిన్న రహదారిని కూడా ప్రాధాన్యంగా పునర్నిర్మించాలని మల్లికార్జున మరో వినతి పత్రం సమర్పించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఆయన తీసుకున్న ఈ చర్యలను స్థానికులు అభినందించారు.

ఈసారి మాన్‌హోల్ మరమ్మతు పనులు సాంకేతిక ప్రమాణాలతో, దీర్ఘకాలికంగా నిలిచే విధంగా నిర్వహించబడ్డాయి. 900 మిల్లీమీటర్ల వ్యాసం గల సీవరేజ్ లైన్ మాన్‌హోల్‌ను అత్యుత్తమ నాణ్యత గల పదార్థాలతో పునర్నిర్మించారు. అదేవిధంగా 90 టన్నుల సామర్థ్యం గల ఐరన్ మాన్‌హోల్ కవర్‌ను అమర్చడంతో, భారీ వాహనాలు కూడా సురక్షితంగా ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది.

ఈ పనుల్లో సహకరించిన వీవీజ ఇంజనీరింగ్ అధికారులైన సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్, డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి , వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ మల్లికార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పనిని నిబద్ధతతో పూర్తి చేసిన కాంట్రాక్టర్ చంద్రయ్య ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ జనరల్ సెక్రటరీ శివరాజ్ , అలీ మల్లేష్ , ఆసిఫుల్లా ఖాన్ , కౌశల్ యాదవ్ , శ్రీనివాస్ రావు , ప్రవీణ్ రెడ్డి , వెంకట్ రెడ్డి , రాజారం సింగ్ , ఉత్పల్ మహంతి , సయ్యద్ అయూబ్ , ఆదిత్యా , కిరణ్, అజయ్ , ముకేష్ , మైజమిల్లా ఖాన్ , బబ్బి మరియు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ శాశ్వత పరిష్కారంతో కౌకూరు మెయిన్ రోడ్‌లో ప్రయాణించే ప్రజలకు పెద్ద ఊరట లభించగా, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.





## ఏంటీ ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడా..?

ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898-ఏడీ' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ నేడు కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ఫైనల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి 2898-ఏడీ'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.

## బాడీ షేమింగ్‌తో నరకం చూశా.. 15 రోజులు ఆసుపత్రిలో చికిత్స





ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖా వాణి కుమార్తెగా ప్రేక్షకులకు పరిచయమైన సుప్రిత ఇటీవల తన వ్యక్తిగత జీవితంలోని కఠిన అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సోషల్ మీడియా స్టార్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, ప్రస్తుతం హీరోయిన్‌గా సినీ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రిత, సోషల్ మీడియాలో ఎదురైన విమర్శలు, బాడీ షేమింగ్ కామెంట్లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పారు. బరువు తగ్గాలనే ఆరాటంలో తాను అనుసరించిన తప్పుడు ఆహారపు అలవాట్లు తన ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీశాయని వెల్లడించారు.రోజుకు 15 గంటల పాటు ఏమీ తినకుండా ఉండి, తర్వాత ఒక్కసారిగా హెవీ ఫుడ్ తీసుకునేదాన్ని. దీంతో వాంతులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చాయి. 15 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. నీళ్లు తాగినా కూడా పడని పరిస్థితి. ఆ నొప్పి తట్టుకోలేక ఒక దశలో 'నన్ను చంపేయండి' అని అమ్మను అడిగాను అంటూ తన అనుభవాన్ని వివరించారు.

## బన్నీ సీక్రెట్స్ వైరల్.. అల్లు అర్జున్‌పై శిరీష్ సరదా కామెంట్స్!



పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ క్రేజ్‌ను సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా 'పుష్ప' సినిమాతో ఆయన రేంజ్ అమాంతం పెరిగిపోయింది. ఉత్తరాదిలో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుని, టాప్ స్టార్‌ల సరసన నిలిచాడు. దీంతో బన్నీతో సినిమా చేయడానికి పలువురు దర్శకులు ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి సమయంలో ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఆయన తమ్ముడు అల్లు శిరీష్ చేసిన కామెంట్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. గతంలో అల్లు శిరీష్, నటుడు అలీ హోస్ట్ చేసిన 'అలీతో సరదాగా' కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యాడు. ఆ సందర్భంగా తన అన్న అల్లు అర్జున్ గురించి సరదాగా మాట్లాడుతూ చిన్నప్పటి జ్ఞాపకాలను పంచుకున్నాడు. శిరీష్ మాట్లాడుతూ, చిన్నప్పుడు బన్నీకి చదువు అంతగా రాదని సరదాగా చెప్పాడు. "అమ్మ రాత్రంతా కూర్చోబెట్టి ఎంత చదివించినా, ఉదయానికి చదివింది మొత్తం మర్చిపోయేవాడు. పరీక్షల్లో కూడా పెద్దగా రాసేవాడు కాదు" అంటూ నవ్వుతూ చెప్పిన వ్యాఖ్యలు ఇప్పుడు మళ్లీ వైరల్ అవుతున్నాయి. ఇక మరో సందర్భంలో తమ అన్నదమ్ముల మధ్య ఉన్న అనుబంధాన్ని కూడా శిరీష్ వివరించాడు. "నేను ఏ కొత్త డ్రెస్ వేసుకున్నా ముందుగా బన్నీ వేసుకునేవాడు. తర్వాత నేను వేసుకుంటే అందరూ 'ఇది బన్నీ డ్రెస్ కదా' అని అడిగేవారు" అంటూ చిన్ననాటి సంఘటనలను గుర్తు చేసుకున్నాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుండగా, అభిమానులు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరు బన్నీ చిన్నప్పటి విషయాలు తెలిసి ఆశ్చర్యపోతుండగా, మరికొందరు అన్నదమ్ముల బాండింగ్‌ను మెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా, అల్లు అర్జున్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నాడు. 'పుష్ప 2' విజయానంతరం ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు దర్శకుడు అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ పోస్టర్‌లో బన్నీ లుక్ పూర్తిగా భిన్నంగా ఉండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.



## 'వారణాసి' షూటింగ్‌కు నీటి కష్టాలు... రాజమౌళి ప్లాన్‌కు బ్రేక్ పడిందా!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. భారీ బడ్జెట్‌తో శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై నిర్మితమవుతున్న ఈ చిత్రం కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భారీ సెట్లు నిర్మించారు. ముఖ్యంగా రాజేంద్రనగర్‌లోని గగన్‌పహాడ్ ప్రాంతంలో వేసిన సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సినిమాలో భాగంగా నీటి అడుగున జరిగే కొన్ని సన్నివేశాలను చిత్రీకరించేందుకు రాజమౌళి ప్లాన్ చేశారట. ఇందుకోసం భారీ స్థాయిలో నీరు అవసరమవుతుందని, దాదాపు 10 వేల లీటర్ల సామర్థ్యం గల 150 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయాలని నిర్మాణ సంస్థ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డును సంప్రదించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఎండలు తీవ్రంగా ఉండటం, నగరంలో నీటి డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ అభ్యర్థనను వాటర్ బోర్డ్ తిరస్కరించిందని వార్తలు వినిపిస్తున్నాయి. సరఫరా చేసే నీటిని శుద్ధి చేసి వినియోగించుకోవాలని, ట్యాంకర్ ఛార్జీలను నిర్మాతలే భరిస్తారని లేఖలో పేర్కొన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో అంతటి నీటిని అందించడం సాధ్యం కాదని అధికారులు తెలిపినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. ఇక మరోవైపు మహేష్ బాబు ఇటీవల జర్మనీకి వెళ్లి బ్లాక్ ఫారెస్ట్‌లో ట్రెక్కింగ్, ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. త్వరలోనే తదుపరి షెడ్యూల్ ప్రారంభం కానుండగా, మే 18 నుంచి అండర్‌వాటర్ సన్నివేశాల షూటింగ్ చేపట్టాలని చిత్రబృందం యోచిస్తోంది. ఈ సినిమాలో మహేష్ బాబు ద్విపాత్రాభినయం పోషిస్తుండగా, 'రుద్ర' మరియు 'శ్రీరాముడు' పాత్రల్లో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తుండగా, సంగీతాన్ని ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ భారీ చిత్రం గురించి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నీటి వివాదం నిజమా కాదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది.

## త్రిష బర్త్ డే స్పెషల్.. పోస్టర్ విడుదల, అవనిగా మెప్పించనున్న చెన్నై చంద్రం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ ఎపిక్ 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా నటి త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పోస్టర్‌లో త్రిష ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపిస్తూ ఆకట్టుకుంది. అయితే ఇది కేవలం గ్లామర్ పాత్ర మాత్రమే కాదని, కథలో కీలక పాత్ర పోషించబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, త్రిష పోషిస్తున్న 'అవని' పాత్ర సినిమా కథలో కీలక మలుపులు తీసుకువచ్చే ప్రధాన అంశంగా ఉండనుంది. ముఖ్యంగా ఈ పాత్ర చుట్టూనే సినిమా నెరేషన్ తిరిగే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే, ఈ పాత్రలో ఎక్కువ ఎమోషనల్ వెయిట్, డెప్త్ ఉండబోతుందని తెలుస్తోంది. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్‌కే పరిమితం కాకుండా, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా అవని పాత్ర ఉండటం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు 'విశ్వంభర' ఒక స్ట్రాంగ్ కంబ్యాక్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో పవర్‌ఫుల్ పాత్ర దక్కడం ఆమె కెరీర్‌కు మరో మైలురాయిగా మారవచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మెగాస్టార్ చిరంజీవి-త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ప్రధాన హైలైట్. గతంలో వీరిద్దరి మధ్య ఉన్న ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా మలచబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ఇద్దరి ట్రాక్ సినిమా ఎమోషనల్ కోర్‌గా నిలుస్తుందని టాక్. ఈ చిత్రానికి దర్శకుడు వశిష్ట విజువల్ ట్రీట్ ఇవ్వడానికి భారీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు ఈ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాయని సమాచారం. దీంతో 'విశ్వంభర' విజువల్‌గా కూడా అద్భుతంగా ఉండనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ అనిపించే స్థాయిలో ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో రూపొందుతోంది. మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశముంది.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com